# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



మంగళవారం ఫిబ్రవరి 27 2024 పేజీలు : 8



# ప్రజల ఆశీర్వాదంతో సుపరిపాలన అందిస్తాం

- నీచ రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలకాలి
- కలియుగ భస్మాసురుడు జగన్ కి ఓటుతో బుద్ధిచెప్పాలి
- జగన్ పాలనలో అన్ని వర్గాలకి నష్టం
- టిడిపి-జనసేన పార్టీలతోనే గూడూరు అభివృద్ధి సాధ్యం
- వైకాపా హయాంలో సహజవనరులు యథేచ్ఛగా దోపిడి
- భవిష్యత్ తరాల కోసమే తెదేపా-జనసేన పొత్తు
- ప్రజల అభిప్రాయాలకి అనుగుణంగానే అభ్యర్థుల ఎంపిక
- భయాన్ని వీడి ప్రజలంతా తెదేపా-జనసేనలను గెలిపించాలి
- అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం
- రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ...!
- డాక్టర్ పాశం సునీల్ కుమార్
- నోటిఫికేషన్ నాటికి వైసీపీ అంతా ఖాళీ
- టీడీపీలోకి రోజురోజుకూ పెరుగుతున్న చేరికలు
- జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారు.
- రాబోయే రోజుల్లో ప్రజలే వైసిపి కిబుద్ధి చెబుతారు

2

ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైసీపీ రానున్న రోజుల్లో పూర్తిగా ఖాళీ అయిపోతుందని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓ ప్రణాళికాబద్ధంగా నిరుపేదల జీవన విధానం మార్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని జగన్మోహన్ రెడ్డికి, అతని ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదల్కొందని, మరో 50 రోజులు అందరం కష్టపడితే మన చంద్రన్న ప్రభుత్వం వస్తుంది అని గూడూరు నియోజకవర్గ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మీ కష్టాలు తీరుస్తానని  గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రజలకు భరోసా కల్పించారు.రోజురోజుకీ వైసీపీ నుంచి టీడీపీలో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి వైసీపీ మొత్తం ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు.

గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)



## మీ బిడ్డ వస్తున్నాడు...

2

# ఆశీర్వదించండి

- పాశం సంధ్యారాణి
- టిడిపి అభ్యర్థిగా ఆదరించండి, ఆశీర్వదించి గెలిపించండి
- సునీల్ వస్తారు..మీ కష్టాలన్నీ తీరుస్తారు



ప్రజాప్రశ్న మంగళవారం 27 ఫిబ్రవరి 2024

# ప్రజల ఆశీర్వాదంతో సుపరిపాలన అందిస్తాం



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైసీపీ రానున్న రోజుల్లో పూర్తిగా ఖాళీ అయిపోతుందని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓ ప్రణాళికాబద్ధంగా నిరుపేదల జీవన విధానం మార్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని జగన్మోహన్ రెడ్డికి, అతని ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదల్కొందని, మరో 50 రోజులు అందరం కష్టపడితే మన చంద్రన్న ప్రభుత్వం వస్తుంది అని గూడూరు నియోజకవర్గ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మీ కష్టాలు తీరుస్తానని గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రజలకు భరోసా కల్పించారు.రోజురోజుకీ వైసీపీ నుంచి టీడీపీలో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి వైసీపీ మొత్తం ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకొని, ప్రజలకు తీరని అన్యాయం చేశాడన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు.. రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధల్ని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మనం ఎంతోమంది ముఖ్యమంత్రుల్ని, ఎన్నో ప్రభుత్వాల్ని చూసి ఉంటాం కానీ స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇంతటి దుర్మార్గమైన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదన్నారు. ఇకపై చూడబోము కూడా అని చెప్పారు. రాష్ట్ర పౌరులుగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, భవిష్యత్ లో జరగబోయే ఎన్నికలు వైసీపీకి-టీడీపీకి మధ్యనో, వైసీపీకి-జనసేన మధ్యో జరుగుతున్నవి కావని, 5కోట్ల ప్రజలకు జగన్మోహన్ రెడ్డికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు.నాలుగేళ్ల 7 నెలల పాలనలో అన్యాయం, అరాచకం, దోపిడీలు, దుర్మార్గాలేనని చెప్పారు. ఎవరికీ మాట్లాడే స్వేచ్ఛ లేదని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించాడని, అందుకే జగన్ ను అభిమానించేవారు, వైసీపీవారు కూడా రాష్ట్రానికి పట్టిన శని ఎప్పుడు వదులుతుందా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు.జనసేన-టీడీపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాయని, రెండు పార్టీలను గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. 4 ఏళ్ల 7 నెలలపాటు కష్టాలు కన్నీళ్లు భరించామని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. జైళ్లకు పంపినా.. వేధించినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా లెక్కచేయకుండా టీడీపీ నేతలు, కార్యకర్తలు పార్టీకోసం పనిచేయాలని కోరారు. సోమవారం బాబు షూరిటీ %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా .కోట మండలం కోట పట్టణం నందు మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి , స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఒక్క ఛాన్స్ మోసం వలన రాష్ట్రం ఎంత వెనుకబడి పోయిందో ప్రజలకు వివరించారు.చంద్రబాబు నాయుడు సూపర్ 6పథకాల గురించి వివరించారు.కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ బిడ్డ వస్తున్నాడు...ఆశీర్వదించండి




మీ బిడ్డ సునీల్ కుమార్ వస్తారు..మీ కష్టాలన్నీ తీరుస్తారు అని గూడూరు నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటాడని ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడుతాడని అధైర్య పడొద్దు.అండగా ఉంటామని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘన విజయం సాధించడం ఖాయమని గూడూరు నియోజకవర్గంలో పసుపు జెండా ను ఎగుర వేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు.ప్రజల కోసమే ఆయన జీవితం జీవితాంతం ప్రజలకు సేవ చేస్తూ.అండగా ఉంటారని ఆమె తెలిపారు. సోమవారం బాబు షూరిటీ %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా .గూడూరు పట్టణం మాయాబజార్ వీధి ప్రాంతం నందు స్థానికులు కోడిపర్తి శ్రీధర్,పురిని దయాకర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశిం సునీల్ కుమార్ నుఆదరించి, ఆశీర్వదించి గెలిపించాలని పాశిం సంధ్యారాణి కోరారు .మరికొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అందించిన సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఆయనతోనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని ప్రజా అభివృద్ధి జరుగుతుందని.రాష్ట్రాన్ని గూడూరు నియోజకవర్గని అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఏకైక వ్యక్తిమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,

గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అని ఆమె తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండాలన్నా, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా పేద బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి పథంలో ఉండాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు, గూడూరు ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ఉండాలని ఆమె ప్రజలకుతెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,వాటంబేటీ శివకుమార్,యదనపర్తి జనార్దన్ రెడ్డి,గాయం రమణయ్య,అమరయ్య నాయుడు,పల్లి కోటేశ్వరరావు,అలిహేస్సేన్,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి,గుండాల భారతి, కోడిపర్తి కల్పన,దాసరి శైలజ,విజయమ్మ,నెలటూరు సుప్రజ, సుధా, లక్ష్మి,టీ.రేవతి యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









ప్రజాప్రశ్న
మంగళవారం 27 ఫిబ్రవరి 2024

# జగన్‌కి అది తెలీయదు...

- అనుభవం లేకనే డెవలప్‌మెంట్ లేదు
- అభివృద్ధి, సంక్షేమానికి బడ్జెట్ కావాలి
- ఒక్క ఛాన్స్ ఇచ్చిన వాళ్లే ఈ రోజు బాధ పడుతున్నారు
- డెవలప్ లేకపోతే పిల్లల భవిష్యత్ ఏంటని ప్రశ్నిస్తున్న ప్రజలు
- అవగాహన లేక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి
- రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా... ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నా చంద్రబాబు పాలన రావాలి
- రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- శెట్టిగుంటరోడ్డులోని శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- నెల్లూరు 7వ డివిజన్‌లో అత్మీయ సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఒక్క ఛాన్స్ ఇచ్చిన వాళ్లే ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న అరాచకపాలనను చూసి బాధపడుతున్నారని, డెవలప్‌మెం ట్ అంటే ఏమిటో అర్థం తెలియని ప్రస్తుత ముఖ్యమంత్రి... రాష్ట్రాన్ని నిండా అప్పులపాలు చేశా రని... అయితే ప్రస్తుత సమయం లో రాష్ట్రాభివృద్ధి సాధించాలన్నా... ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నా విజన్ ఉన్న నేత చంద్రబాబునాయుడు పరిపాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి, నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ శెట్టిగుంటరోడ్డులోని శ్రీవెంగమాంబ పేరంటాలు దేవస్థానానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోశ్చరణలతో ఆయన్ను ఆశీర్వదించారు. అనంతరం టీడీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పలువురు నారాయణకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి బోకేలు అందజేసి ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి, నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా...రాష్ట్రంలో డెవలప్ మెంట్ పూర్తిగా నిల్ అయ్యిందన్నారు. డెవలప్ లేకపోతే పిల్లల భవిష్యత్ ఏంటని ప్రజలే అడుగుతున్నారన్నారని చెప్పారు. చరిత్రని పరిశీలిస్తే...వేల సంవత్సరాలు రాజులు పరిపాలించారని.. అప్పట్లో వాళ్లు టాక్స్ లు కలెక్ట్ చేయడం వాటతో... ఆలయాలు, కోటలు కట్టుకున్నారన్నారని గుర్తుచేశారు. డెవలప్ మెంట్ లేకపోవడంతో ప్రజలు, పేదవాడు పేదవాడుగానే ఉండిపోయారన్నారు. అదే విధంగా అణగారిన వర్గాల వారైతే మళ్లీ దిగువ స్థాయికి వెళ్లిపోయారన్నారు. వీటన్నింటికి ఒకటే కారణం పరిశ్రమలు లేకపోవడమేనని తెలిపారు. యువతకి ఉద్యోగాలు రావాలన్నా...వారి భవిష్యత్ బాగుండాలన్నా...రాష్ట్రంలో పరిశ్రమలు వస్తేనే సాధ్యం అవుతుందని ఆర్థిక వేత్తలు చెబుతూనే ఉంటారని తెలిపారు. అదే విధంగా వ్యాపారాస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకొని...బాగా సంపాదించుకుంటేనే...ప్రభుత్వానికి ఖజానా నిండుతుందని చెప్పారు. అప్పుడే ప్రజలకి సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పడకపోతే...పిల్లల భవిష్యత్ అంధకారమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురంలో కియామోటార్స్ రావడం వల్ల ఆయా ప్రాంతాల్లోని సుమారు పది వేల మందిపైబడి ఉపాధి పొందుతున్నారన్నారు. కియామోటార్స్ రావడంతో రాష్ట్రానికి కూడా ఆదాయం పెరిగిందని చెప్పారు. అదేవిధంగా చుట్టుపక్కల కూడా డెవలప్‌మెంట్ జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధే విజన్‌గా చంద్రబాబు పని చేశారని తెలిపారు. అయితే పరిపాలన మీద అవగాహన లేని, విజన్ అంటే అర్థం తెలియని ప్రస్తుత ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఆదాయాన్ని తీసుకునిరావాల్సిపోయి... అప్పులపాలు చేశారని మండిపడ్డారు. ఈ భారం రాష్ట్ర ప్రజలందరిపై పడుతుందని కదా అని ప్రశ్నించారు. రాజ్యసభలో వీళ్ల మాట వినేవారు లేరన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేవు కాబట్టి ఆదాయం లేకుండాపోయిందని చెప్పారు. ఉన్న ఆదాయాన్ని ఆయన గొప్ప కోసం ఖర్చు చేసి వృధా చేశారన్నారు. ప్రస్తుతం అదోగతిలో ఉన్న రాష్ట్రం అభివృద్ధిపథంలో నడవాలంటే టీడీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ క్రమంలో నెల్లూరు నుంచి పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇస్తూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరుకు ఎంతో చేశానని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లూరులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటినీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. సుపరిపాలన అందిస్తామన్నారు.



# మన టార్గెట్ విజయం...!

- ప్రతీ నాయకుడు..కార్యకర్త ప్రజల్లోకి వెళ్లండి
- టీడీపీ అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేయండి
- అధికారంలోకి రాగానే సమస్యలు లేకుండా చేస్తా
- మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు నగరం 7వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ
- నారాయణకి ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** 2024లో తెలుగుదేశం..జనసేన పార్టీల గెలుపే ధ్యేయంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త పని చేయాలని... మాజీమంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 7వ డివిజన్‌లోని రత్నం స్కూల్, సాయిబాబా గుడి వద్ద విజయభేరి అపార్ట్ మెంట్ తదితర ప్రాంతాల్లో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి...2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. గడిచిన ఐదేళ్లుగా వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యమని వివరించారు. 2024లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. నేను అధికారంలోకి రాగానే... చివరి దశలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు... నిరుపేదలందరికి సొంత ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా నిరుపేదలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని...వాటన్నింటిని కూడా ఖచ్చితంగా నెరవేరుస్తానని చెప్పారు. ఎన్నికలకు సమయం దగ్గర పడిందని...ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి... తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేయాలని సూచించారు.

## నారాయణను కలిసిన గూడూరు టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు,టిడిపి మాజీ మంత్రి నారాయణ ను సోమవారం కలిసిన, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్. రెండురోజులు క్రితం టీడీపీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నారా చంద్రబాబు నాయుడు, మొదటి విడతలో 94 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడం జరిగింది.గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేరు ప్రకటించడం తో, ఈరోజు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారా యణ ను కలిసి ఆశీస్సులు ఇవ్వాలని కోరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్. మీ లాంటి పెద్దల సహాయ సహకారాలు ఎప్ప టికి నాకు ఉండాలని, మాజీ మంత్రి నారాయణ ను కోరడం జరిగింది. అలాగే పెద్దలు సోమిరెడ్డి, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్, పెద్దలు కొండేపాటి గంగాప్రసాద్, పెంచల కోన మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ లాంటి వారి సహకారం తోనే, నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న నన్ను గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా టీడీపీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఆ సందర్భంగా ఈరోజు పెద్దలు మాజీ మంత్రి నారాయణ ను కలవడం జరిగిందన్నారు. మాజీ మంత్రి నారాయణ ను కలిసిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య,ఉమ్మడి వెంకటేశ్వర్లు యాదవ్,నాలి మధు సుధన్ రావు కలిశారు.

## సర్దార్ భాయ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సర్దార్ భాయ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్. తిరుపతి జిల్లా గూడూ రు వైయస్ఆర్సీ పీ వర్క్ బోర్డ్ వైస్ చైర్మన్ సయ్యద్ గఫూర్ భాయ్ అన్న, సర్దార్ భాయ్ స్వర్గస్తు లైనారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే, గూడూరు లోని సనత్ నగర్ లోని సర్దార్ భాయ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి,గఫురు కుటుం బ సభ్యులను పరామర్శిం చిన మాజీ ఎమ్మెల్యే పాశం. మరణానికి సంబందించిన సంఘటన గురించి ఆరా తీసి, సర్దార్ భాయ్ పిల్లలకు, వారి కుటుంబానికి ఆ దేవుడు చల్లని దీవెనలు ఉంటాయని, మీ కుటుం బానికి ఎల్లపుడు అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఓదార్చిన గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్.

## కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి...?



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** శ్రీ పొట్టి శ్రీరాములు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 6 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థలను ఇటీవల ప్రకటించడం విధితమే. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరు, కందుకూ రు స్థానాలను ఆయన ప్రకటించక పోవడం విశేషం. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీ మణి వేమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఈనెల 2వ తేదీ నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెదే పా తీర్థంపుచ్చుకోనున్నారు. వేమిరెడ్డి తెదేపా అరంగ్రేటంతో నెల్లూరు జిల్లాలో పలువురు నాయకులు వైఎస్ఆర్‌సిపికి తెదేపా తీర్థంపుచ్చుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. కోవూరు అభ్యర్థితత్వం బరిలో వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వయోభారంతో ఆయన తన యుడ పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి కోవూరు తెదేపా ఇన్‌చార్జ్ బాధ్యతలు అధి నేత చంద్రబాబునాయుడు ద్వారా ఇవ్వడం జరిగింది. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో సఫలమయ్యారు కాని, ప్రజల మద్దతు కూడగట్టడంలో విఫలమయ్యేరనే విమర్శలు ఉన్నాయి. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు బరిలో పోటీచేస్తే గెలుపు సునాయసనం అవుతుందని రాజకీయ విశ్లేషకుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 27 ఫిబ్రవరి 2024

# స్పందన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పరిష్కరించాలి



▶▶ డి ఆర్ ఓ పెంచల్ కిషోర్

▶▶ స్పందనకు 151 వినతులు

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంత%శీ%గా పరిష్కారం చూపాలని డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన స్పందన గ్రీవెన్స్ లో డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, చంద్రశేఖర్, దేవేంద్ర రెడ్డి, మురళి కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. -శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ శాఖ - 122, ఎం.పి.డి. ఓ - 3, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ - 4, అసిస్టెంట్ ఇంజనీర్ -1, ఏపీఎస్పీడీసీఎల్ -1, పిడి హౌసింగ్- 2, మునిసిపాలిటీ- 3, ప్రాజెక్టు డైరెక్టర్ డబ్ల్యు. డి. సి.డబ్ల్యు -2, సూపరింటెండెంట్ ఇంజనీర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, డి.పి. ఓ - 2, ఎస్. పి - 3, స్టాంప్ రిజిస్ట్రేషన్ -1 , ఎస్ ఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ -1, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీస్ -1, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ -1, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ -1, సోషల్ వెల్ఫేర్ -1, డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీస్ -1 వెరసి మొత్తం 151 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను డి ఆర్ ఓ ఆదేశించారు.



# ఉదయగిరిలో ఉవ్వెత్తున లేచిన కెరటం



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజక వర్గం లోని వరికుంటపాడు మండలం లో గల యర్రంరెడ్డిపల్లి గ్రామంలో కాకర్ల వెంకట సుబ్బానాయుడు శ్రీమతి ప్రమీల(సిద్ధన కొండూరు గ్రామం) దంపతులకు కాకర్ల సురేష్ ప్రథమ సంతానంగా జన్మించారు.కాకర్ల సురేష్ తండ్రి కాకర్ల వెంకట సుబ్బనాయుడు విలేజ్ డెవలప్మెం ట్ ఆఫీసర్ గా ఉదయగిరి నియోజకవర్గంలో మరి యు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేశారు.కాకర్ల వెంకట సుబ్బానాయుడు వృత్తి రీత్యా నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయడం వలన కాకర్ల సురేష్ విద్యా భ్యాసం నెల్లూరు జిల్లాలోనీ బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలోనీ హైస్కూల్ మరియు గవర్నమెంట్ కాలేజీల్లో పూర్తి అయ్యింది.కాకర్ల సురేష్ విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ బి.టక్ లో ఉత్తీర్ణత సాధిం చి,ఎంతో కష్టపడి అవకాశాలను అందిపుచ్చుకొని హైదరాబాదులో ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికాలో సాఫ్ట్ వేర్ జాబ్ చేశా రు.నార్త్ కరోలి నా రాష్ట్రంలో తెలుగు సంఘ ము టట అధ్యక్షుడి గా పనిచేశారు.అనతి కాలం లోనే అమెరికాలో తెలుగువారి కోసం ఏర్పాటు చేసిన తాన లో టీం స్క్వేర్ డిపార్ట్మెంట్ కు చైర్మన్ గా సేవలు అందించి 1,000 తెలుగు కుటుంబాల కు సహాయం అందించారు.ఈ విధముగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాలు పంచు కొని అమెరికా లోని తెలుగు ప్రజల మన్నన లను చోంగొన్నారు . ఆర్థికంగా స్థిరపడిన తర్వాత కుటుంబ సహకా రం తో తన తమ్ముడు సునీ ల్ కాకర్ల తో కలసి సేవా దృక్పథంతో తను పుట్టినటువంటి మాతృ భూమిని అభివృద్ధి పథంలో నడుపి రుణం తీర్చుకున్నటకు ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండల కేంద్రములో గల బొమ్మ రాజుచెరువు ఎదురుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఏడాదిన్నర నుండి పలు సేవా కార్యక్రమాలు ఉదయగిరి నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజలకు సేవలు అందిస్తు న్నారు.కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ కుటుంబ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. ఉదయ గిరి నియోజకవర్గం లో చేస్తున్న సేవా కార్యక్రమా లను మరియు తెలుగుదేశం పార్టీ పై అభిమానం క్రమశిక్షణ ను గుర్తించిన టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను శనివారం అధికారికంగా ప్రకటించడంతో ఆయన రాజకీ యంగా విజయం సాధించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు







**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** సోమవారం చిత్తూరు జిల్లా పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు లభించింది. ముఖ్యమంత్రి మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని గన్నవరం విమానాశ్రయానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి గౌతమి, తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ తిరుపతి ఎస్పీ మలిక గర్గ్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, టీటీడీ చైర్మన్ మరియు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు యం. గురుమూర్తి, చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే లు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బియ్యపు మధుసూధన రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అంజూరి శ్రీనివాసులు, ఈఓ శ్రీకాళహస్తి నాగేశ్వ ర్ రావు, ఆర్డీఓ శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి తదిత రులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కూడా ఉన్నారు.





# నారాయణ, అజీజ్‌తో వీపీఆర్ భేటీ...!

▶▶ వేమిరెడ్డికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన నేతలు

▶▶ పలు విషయాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చ

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం మాజీ మంత్రి, నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని నారాయణ ఇంటికి వేమిరెడ్డి చేరుకొని...మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వీపీఆర్‌కి నారాయణ, అజీజ్‌లు పుష్పగుచ్ఛతో స్వాగతం పలికారు. అనంతరం ముగ్గురు భేటీ అయ్యారు. కొద్ది సేపు పలు విషయాలపై సుదర్ఘగంగా చర్చించారు. ఈ భేటీలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఉన్నారు.

# విష్ణు నిర్ణయం తేలేది నేడే

▶▶ నేడు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం..

▶▶ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారా లేక టీడీపీకి సహకరిస్తారా?



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :**విష్ణువర్ధన్ రెడ్డి రాకతో అల్లూరు కు క్యూ కడుతున్న కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం ఉదయం తమ నివాసం వద్ద కార్యకర్తలు అభిమానులతో. ఆత్మీయ సమావేశం నిర్వహించను న్నారు. గత ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ కొంతమంది చెప్పుడు మాటలతో ఆయనను దూరంగా పెడుతూ ఇంచార్జిగా మరో నాయకుడు కు ఇవ్వడం జరిగింది. అప్పటినుండి తన శ్రేయోభిలాషులు.అభిమానులకు దగ్గరగా ఉంటూ వారికి ఏ కష్టం వచ్చిన ముందుండినడుస్తూ సాగారు. కొంతకాలం తర్వాత కొన్ని సర్వేలు విష్ణువర్ధన్ రెడ్డి అనుకూలంగా రావడంతో కొంతమంది నాయకులతో విష్ణువర్ధన్ రెడ్డికి అధిష్టానం నుంచి సానుకూల సమాచారం అందించారు.మళ్లీ ఇప్పుడు కావలి టిడిపి ఇన్చార్జిగా కావ్య కృష్ణ రెడ్డి ని నియమించడం. మొదటి జాబితాలో కావ్య కృష్ణా రెడ్డి ని కావలి టిడిపి అభ్యర్థిగా ప్రకటించడం విష్ణువర్ధన్ రెడ్డి అభిమానుల్లో ఉత్కంఠ నెల కొంది. దీంతో ఆదివారం అల్లూరులోని ఆయన నివాసంకు ఆయన అభిమానులు. కార్యకర్తలు బారులు తీరారు. వారితో ఆయన మాట్లాడుతూ మన కార్యకర్తలతో అందరితో చర్చించి ముందుకు సాగుదాం అని ఏ పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చెయ్యాలో నిర్ణయించుకుంటున్నారని సమాచారం. విష్ణువర్ధన్ రెడ్డి ప్రాంతీయ పార్టీ ద్వారానా. నేషనల్ పార్టీ ద్వారానా, ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారో తెలియాల్సి ఉంది..

# చంద్రబాబును సీఎం చేద్దాం






- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- టిడిపిలో చేరికల సునామీ
- రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి జోరు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంభందించి తెలుగుదేశం పార్టీలోకి వివిధ పార్టీల నుండి చేరికలు సునామీలా సాగుతున్నాయి. పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలే కాకుండా తటస్థులు కూడా తెలుగుదేశం పార్టీకి తమ మద్దతును తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో ప్రతీ రోజూ వందలాది మంది తరలివచ్చి టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ముచ్చటగా మూడో సారి గెలిపించుకుంటామని వారు వెల్లడిస్తున్నారు. తాజాగా సోమ వారం నాడు 20వ డివిజన్ కు చెందిన వైసీపి కీలక నేతలు ఆరుగంట దామోదర్ రెడ్డి, వాకాటి ప్రసాద్ రెడ్డి, చల్లగుంట్ల రాంబాబు, ఆలూరు సం పత్ రెడ్డి, పసల సుబ్బయ్య, గుడ్డపాతల రవి, చెరుకూరు వినోద్ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేసి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిపోయ్యారు. సజ్జాపురం గ్రామానికి చెందిన ఎరగల పెంచలయ్య కూడా తన అనుచరులతో కలిసి కోటంరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే 22వ డివిజన్ సప్తగిరి కాలనీకి చెందిన కలపాటి జయంతి రెడ్డి, కట్టా సులోచన, సముద్రాల ప్రశాంతిలు వారి అనుచరులతో కలసి టిడిపిలో చేరారు. వారందరికీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పసుపు కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. చేరికల సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగితే రాష్ట్రానికి భవిష్యత్తు కూడా ఉండదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా, భవిష్యత్తుకు కూడా భరోసాగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక అక్షరాస్యత (ఫైనాన్స్ లిటరసీ) వారోత్సవాలు-2024 పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్






**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2024 రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధ్వర్యంలో జిల్లా స్థాయిలో అన్ని బ్రాంచ్ ల నందు ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. జిల్లా స్థాయిలో 27 వ తేదిన తిరుపతి గవర్నమెంట్ హై స్కూల్ లో వ్యాసరచన, 28 వ తేదిన పిచ్చటూరు క్విజ్, 29 వ తేదీన గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పాకాల క్రాస్ వర్డ్స్ ద్వారా ఆర్థిక అక్షరాస్యత పై కాంపిటేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు విభాగాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ మరియు మూడవ క్యాటగిరి కింద సర్టిఫికెట్స్ తో పాటు ప్రైజ్ మనీ అందజేయడం జరుగుతుందని అన్నారు.కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# కదలరు వదలరు....???

- బదిలీ వచ్చిన కదలని డిటి, ఆర్ ఐ
- పైరవిలతో బదిలీలకు స్టాప్

**సత్యవేడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పిచ్చాటూరు రెవిన్యూ కార్యాలయంలో డిటి ఆర్ఐ ఓ కదలరు వదలరు స్థాన చలనం కాకుండా పైరవిలు చేస్తు కొన్ని సంత్సరాలు ఒక చోట విధులు నిర్వహిస్తు కార్యాలయం విచ్చేసిన రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. చిత్తూరు పిచ్చాటూరు హైవే రోడ్డు భూ సేకరణ లో రైతులు నుంచి భారీగా ముడుపులు తీసుకొని అనాధీనం భూములకు పట్టాలు చేసినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. భూ సేకరణ లో భూములు కోల్పోయిన నిజమైన రైతులకు న్యాయం చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకొని చుక్కుల చూపిస్తున్నారు. కాసులు ముట్టగానే కార్యాలయంలో దస్త్రాలు కదలనట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. పిచ్చాటూరు మండలంలోనే డిటి వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ ఆర్ ఐ సుధాకర్ పాతుకుపోయారు. ఐదు సంవత్సరాలు పైబడిన ఇంకా మండలంలోని పాతుకు పోయారు మరియు ఇన్చార్జ్ ఆర్ ఐ గా ఉన్న సుధాకర్ కూడా మూడు సంవత్సరాల పైబడి విఆర్ఓ గా ఉండి ప్రమోషన్ తో సీనియర్ అసిస్టెంట్ గా పిచ్చా టూర్ లోనే ప్రమోషన్ పొంది ప్రస్తుతం ఇంచార్జ్ ఆర్ ఐ గా పనిచేస్తున్నారు, వీరు ఇరువురు ఎన్నికల నియమావళి ప్రకారం మూడు సంవత్సరాల పైబడి పని చేస్తున్న అధికారులు మారడం సహజం కానీ వీరు ఇరువురు మండలంలోని ప్రస్తుతం సుదీర్ఘ కాలంగా పని చేస్తుండడం మరియు వీరి వలన తాసిల్దార్ గారిచే అయ్యే పనులను కూడా నిలిపి పెట్టడం(దేవుడు వరమిచ్చినా ఇద్దరు పూజారులు అడ్డు తగలడం లా ఉంది వీరి పాత్రలు), గతంలో మండలంలో ఎన్ హెచ్ రోడ్డు లో భూమిని పోగొట్టుకున్న రైతులు ద్వారా డబ్బులు బాగా ముట్టాయని సమాచారం, కీలపూడిలో జగనన్న కాలనీ లో ఇంటి పట్టాలు ఇవ్వడంలో కూడా భారీగా అవినీతి జరిగిందని వీటిలో కూడా వీరి పాత్ర ఉందని వీరి వలన మండలంలో ప్రజలు పనులు జరగకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని మరియు వి ఆర్ వోలు వీ ఆర్ ఏ లూ కూడా ..కావున పై అధికారులు విచారించి వీరిని వెంటనే మార్చాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# ప్రభుత్వం అధికారులు సహకరిస్తే సేవ చేయడానికి సిద్ధం

- **ఆయుర్వేద మందుతో బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ సమస్యలకు పరిష్కారం**
- **ఆయుర్వేద వైద్యులు నెల్లూరు ఆనందయ్య**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** ప్రభుత్వం అధికారులు సహకరిస్తే ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని కృష్ణపట్నం కరోనా ఆయుర్వేద మాంత్రికుడు ఆనందయ్య పేర్కొన్నారు. ప్రపంచాన్ని వణికించిన కరోనా లాంటి వైరస్ కు ఆయుర్వేద మందు తయారు చేసిన ఆనందయ్య సోమ వారం నెల్లూరులో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందయ్య మాట్లాడుతూ కోవిడ్ వాక్సిన్ లు తీసుకున్న కారణంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో లక్షల మందికి చిన్న వయసు వారు బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ లాంటి సమస్యలతో చనిపోతున్నారని అనేక వార్తా పత్రికల్లో కథనాలు వచ్చాయని, ఈ సమస్యలకు పరిష్కారంగా తాను ఆయుర్వేద మందు తయారు చేయడం జరిగిందని తెలియజేశారు. మన వేదాలలోని అధర్వణ వేదంలో రచించబడిన కొన్ని సూత్రాలు ద్వారా, ఇతర ప్రాచీన గ్రంధాల ద్వారా ప్రకృతి లో లభించే మూలికలు ఆకులు ద్వారా మందులు తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆయుర్వేద, ఆక్యుపంక్చర్, అనువంశిక, కుండలినీ లాంటి సాంప్రదాయ వైద్యం లో నిపుణులైన విజయ రెడ్డి, ఖాజా మస్తాన్, యలమందయ్య, వేణుగోపాల్ అయ్యర్ లాంటి వారు తనతో ఉన్నారని వారికి ప్రోత్సాహం అందిస్తే ఎన్నో వ్యాధులను నయం చేస్తారని, సాంప్రదాయ వైద్యం, పరంపర వైద్యం ద్వారా ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూసే విధంగా వైద్య సమస్యలకు పరిష్కారం చూపగలరని, ప్రభుత్వం అధికారులు సహకరిస్తే ప్రజలకు సేవ చేయడానికి తాను సిద్ధంగా వున్నానని, ప్రజల ప్రాణాలకు ఎలాంటి హానీ లేకుండా వైద్య సమస్యలను పరిష్కారం చేయగలమని ఆనందయ్య తెలియ చేశారు.

ప్రజాప్రశ్న
మంగళవారం 27 ఫిబ్రవరి 2024

# మహిళలకు వరం వైఎస్ఆర్ ఆసరా !

▶▶ ఎమ్మెల్సీ గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్...!!!

▶▶ పజల పక్షాన నిలబడే ఏకైక పార్టీ వైసిపి

▶▶ జగనన్న పాలన దేశానికి ఆదర్శం

▶▶ ఆర్థికంగా అక్క చెల్లెమ్మలను నిలబెట్టాలనే జగనన్న తపన

▶▶ మహిళలు గౌరవించబడితే చంద్రబాబు పాలనలో వర్షాలెక్కడ..





**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆసరా పేదింటి వెలుగు నింపే పొదుపు మహిళలకు బాసటగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి అని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని, వైఎస్ఆర్ ఆసరా వారికి వరంగా మారిందని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. భారతంలో పేర్కొన్న విధంగా మహిళలు ఎక్కడ గౌరవింపబడితే, అక్కడ వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన స్పష్టం చేశారు. వైయస్సార్ ప్రభుత్వ హయాంలో మహిళలు గౌరవింపబడ్డారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా గౌరవింపబడుతున్నారని, అందుకే రెండు ప్రభుత్వాల పరిపాలనలో వర్షాలు సమృద్ధిగా కురిసాయని స్పష్టం చేశారు. గూడూరు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆనంతరం ఆసరా నిధులకు సంబందించిన చెక్కులను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేదరికం తగ్గిందన్నారు. డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చంద్ర బాబు హయాంలో డ్వాక్రా సంఘాలు ఎ, బి గ్రేడులు 19 శాతం మాత్రమే ఉన్నాయని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల డ్వాక్రా సంఘాల ఎ, బి గ్రేడులు 90 శాతానికి పైగా చేరాయన్నారు. రూ.5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం ఒక రికార్డన్నారు. ఎవ్వరి ప్రమేయం లేకుండా అర్హుల ఖాతాలలో డబ్బులు పడటం, సంక్షేమ పథకాల కోసం ఎవ్వరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చేశారన్నారు. ప్రతి ఇంటికి మూడు, నాలుగు పథకాల లబ్ది చేకూరడం వైసిపి పాలనలో జనం మెచ్చిన మార్పులని తెలిపారు. మళ్లీ రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

**-ఆసరా పథకం మహిళలకు వరం.. ఆర్డీవో కిరణ్ కుమార్**

ఆసరా పథకం మహిళలకు ఓ వరమని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో మొదటి స్థానం ఇవ్వడం సంతోషంగా ఉన్నారు.

**-మహిళా సాధికారత లక్ష్యం.. వైఎస్సార్ ఆసరా**
**-స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పోనకా దేవసేనమ్మ,**

మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, దేశానికే ఆదర్శంగా నిలుస్తు న్నారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పోనకా దేవసేనమ్మ అన్నారు. రాజకీయాల కతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాల లబ్ది చేకూరుస్తున్నారన్నారు .రాష్ట్రంలోని మహిళామణులందరినీ లక్షాధికా రులను చేయడంతో పాటు మహిళా సాధికారత లక్ష్యం ఓగా ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తు న్నారని ఆమె అన్నారు.సీఎం జగన్ పాద యాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం అక్క చెల్లెమ్మలందరికీ వైఎస్సార్ ఆసరా పథకాన్ని నాలుగు విడతల్లో అమలుచేస్తున్నట్లు చెప్పారు. డ్వాక్రా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేసేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో దోచుకో దాచుకో అనే రీతిలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, ఇప్పుడు ఆ అప్పులు కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే తీరుస్తుందని ఆమె గుర్తుచేశారు. చంద్రబాబు చేసిన అప్పులకు జమా ఖర్చులు లేవని అయితే జగన్ ప్రభుత్వంలో ప్రతి పైసా పారదర్శకంగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళుతున్నాయని అన్నారు.అనంతరం ఆసరా చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పోనకా దేవసేనమ్మ, గూడూరు , ఆర్డిఓ కిరణ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లు విజయకుమార్ రెడ్డి, చేవూరు విజయ మోహన్ రెడ్డి బాబు రెడ్డి, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి



▶▶ ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు అన్నారు. సత్యవేడు నియోజకవర్గం లో గడపగడపకి కాంగ్రెస్ పార్టీని కరపత్రాలతో ప్రచారం చేస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు మైనార్టీ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్ ,సోమవారం సత్యవేడు నియోజకవర్గం లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలతో నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు మరియు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు గౌస్ వైద్యం విస్తృతంగా ప్రచారం చేశారు .కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. పత్రాలను పంచారు.

# యువత క్రీడల్లో రాణించాలి

▶▶ ఆడుదాం ఆంధ్ర" తో కీడాకారులకు జగనన్న ప్రోత్సాహం

▶▶ వై ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేత లకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్సీ వైకాపా గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరిగ మురళీధర్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం లో యువ క్రీడాకారులలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సాహించేలా "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, గూడూరు వైకాపా ఇంచార్జ్ మేరిగ మురళీ అన్నారు.వైకాపా ముఖ్య నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి దాతృత్వంతో నిర్వహిస్తున్న వై ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిధిగా విచ్చేసి బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. అదేవిధంగా బాధ్యత తో మెలుగుతూ తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా క్రమశిక్షణ కలిగిన జీవన శైలిని యువత అలవర్చుకోవాలన్నారు.విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.వై ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలు గా నిలిచిన వినయ్ బ్లాస్టర్స్ కు ట్రోపి,15వేల రూపాయలు ఫ్రైజ్ మనీ, రన్నర్స్ గా నిలిచిన గాంధీనగర్ ఈలెవన్స్ జట్టుకు ట్రోఫి,10వేల రూపాయలు ఫ్రైజ్ మనీ మేరిగ మురళీ చేతులు మీదుగా అందజేశారు. బెస్ట్ బ్యాట్స్మాన్ గా నిలిచిన సాయి,బెస్ట్ బౌలర్ గా పోలయ్యలకు 1116రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందించారు. మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్ముగం,చెరుకూరు మురళీ ల నేతృత్వం లో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వైకాపా సీనియర్ నాయకులు వాయుగుండ్ల నాగరాజు,అట్ల శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ బూదూరు గురవయ్య, వైకాపా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి,మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్,ప్రభు అర్ముగం,చెరుకూరు మురళీ, కొట్టు అశోక్,యద్దల ఫనీంద్ర తదితరులు పాల్గొన్నారు.






# విపిఆర్ తో సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ భేటీ

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డిని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు టీడీపీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నెలవల విజయశ్రీ నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి చేరుకుని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయశ్రీని వి.పి.ఆర్ ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. అనంతరం భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 27 ఫిబ్రవరి 2024



# జగన్ గారూ...! మద్యపాన నిషేదం ఎక్కడ..?

▶▶ గూడూరు తేదేపా అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్

▶▶ మద్యం అమ్మకాల్లో జగన్ ప్రభుత్వం రికార్డు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మద్యనిషేధం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి, ఊరూ, వాడా నాసిరకం మద్యం తెచ్చి ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారనిసాధారణ ఎన్నికల సమయంలో మద్యపాన నిషేదం అమలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇపుడు ఎందుకు అమలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రశ్నించారు.మద్యనిషేధం చేసి ఓట్లు అడుగు తానన్న హామీపై మాటతప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక దశలవారీగా మద్య నిషేధం చేస్తానంటూ హామీ ఇచ్చిన సైకో సీఎం ఇప్పుడు దాని అమ్మకాల్లో రికార్డు సృష్టిస్తున్నారు. మద్యంపై ఆదాయాన్ని క్రమంగా తగ్గించుకుంటూ వెళ్తామని చెప్పిన పెద్దమనిషి.. అర్ధరాత్రి ఒంటి గంట వరకూ విక్రయాలకు అనుమతి ఇచ్చి మరింత పిండుకుంటున్నారు.వైకాపా నేతలు సినిమా బ్లాక్ టిక్కెట్లు అమ్మినట్లుగా నాసిరకం మద్యాన్ని అమ్ముతున్నారన్నారు. ఫుడ్ డోర్ డెలివరీ చేసినట్లు మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం తయారీ నుంచీ అమ్మకం వరకూ మొత్తం జగన్మోహన్ రెడ్డే చేయిస్తున్నారని పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. కల్తీ మద్యంతో 4ఏళ్లలో వేల మంది చనిపోయారని తెలిపారు.మద్యం రేట్లను 3 రెట్లు పెంచి 57 నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటి ద్వారా సమకూరిన లక్ష కోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళారు.నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి.నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారు.నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు,నేరాలు భారీగా పెరిగాయి.రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ. 40 వేల కోట్లు అప్పుతెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొన్నారు.వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారు.మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారుఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశారు. ఈ నాసిరికం మద్యం పోవాలంటే మహిళల మాంగళ్యాలు మంట కలవకూడదంటే సైకో పోవాలి - చంద్రన్న రావాలి అని అన్నారు.

# నన్ను ఆశీర్వదించండి... అండగా ఉంటా

▶▶ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్....!

▶▶ గెలిచిన వెంటనే... అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం...!!!

▶▶ వైసీపీ అరాచకపాలనకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది ..!!



**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మీ బిడ్డను ఆశీర్వదించండి అండగా ఉంటానని ఎన్ని కష్టాలు, అడ్డంకులు ఎదురైనా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మీ బిడ్డగా మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మీ బిడ్డను మంచి మనసుతో ఆశీర్వదించాలని ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ ప్రజలను కోరారు.ప్రతి ఇంటికి.ప్రతి గుండెకు దగ్గరవుతూ సాగుతున్న డాక్టర్ మస్తాన్ యాదవ్. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వెంకటగిరి పట్టణ ప్రజల కష్టాలను తెలుసుకొని ప్రజల కష్టాలు తీర్చేందుకు..ప్రజలకు భరోసా కల్పించేందుకు ప్రచారంలో బుల్లెట్ల దూసుకుపోతున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్. సోమవారం వెంకటగిరి టౌన్ ,3 వ వార్డు గిరిజన కాలనీలో మన డాక్టర్ మస్తాన్ యాదవ్ పట్టణ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి గిరిజన కాలనీ మొత్తం తిరిగి ప్రజలందరి ఆప్యాయంగా పలకరించి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.చంద్రన్న ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను వార్డు లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు క్షుణ్ణంగా ప్రజలకు వివరించారు.డాక్టర్ మస్తాన్ యాదవ్ డాక్టర్ కావడంతో వార్డులో అనారోగ్యం తో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి వైద్యం అందించారు.మీ అందరికీ వెంకటగిరిలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా మీ బిడ్డగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.మీరందరూ రానన్న 2024వ ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసి వెంకటగిరి నియోజకవర్గంలో మీరందరూ నన్ను ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరేయాలని ఆయన ప్రజలను కోరారు. ఆయనతో తోపాటు ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, స్నేహితులు తదితరులు ఉన్నారు.





# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికిన

▶▶ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, అధికారులు

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజక వర్గంలో హంద్రీ నీవా జలాల విడుదల సందర్భం గా పర్యటించనున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 10.01 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి,అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి గౌతమి, తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ తిరుపతి ఎస్పీ మలిక గర్గ్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. భారతి, రిజిస్ట్రార్ ప్రొ. రజని, తిరుపతి పార్లమెంట్ సభ్యులు యం. గురుమూర్తి, ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి, చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే లు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బియ్యపు మధుసూధన రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ సమన్వయ కర్త నేదురుమల్లి రాం కుమార్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి 10.19 గం.లకు రేణిగుంట నుండి చిత్తూరు జిల్లా పర్యటనకు బయల్దేరి వెళ్ళారు.

